836) లలిత ..పెద తిరుమలాచారి కృతి

ప॥ ఉన్నమాట లిక నేల వో దేవా। యెన్నటి కిదేమాట యింకా నింకాను॥

చ॥ కొంత నా కర్మఫలము కొంత నీ రక్షకత్వము। యింతలో రెండు గలవా యేమో దేవా।
అంతర్యామివి నీవు ఆడేటిబొమ్మను నేను। చెంత గాచుట నీపని సేవసేయ నాపని॥

చ॥ నే నపరాధి నయ్యేది నీవు వహించు కొనేది। యీా నెపాలు రెండూ నేల యేమో దేవా।

*****************************************************************************************************



*****************************************************************************************************

మానక యిట్లయితే నీ మహిమకు గురుతేది। ఆని చింతించే నందుల కపకీర్తి యనుచు॥

చ॥ మెదలేనా యధమము మీ ఘనత యెంచి కావు। యిదియే నా విన్నపము యేమో దేవా।
యెదుట శ్రీవేంకటేశ యిన్నిటా నీ బంటు బంట। పదివేలు నా నేరాలు పట్టకుమీ యికను॥